'బంగారు కొండ'పై పర్యవేక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

'బంగారుకొండ' కార్యక్రమం అమలుపై ప్రతి బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షిస్తున్నామని జెసి ఎన్.తేజ్‌భరత్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఇన్నిస్ పేట వాక అప్పలస్వామి వీధిలో నివాసం ఉంటున్న జి.నాగభూషణం ఇంటిని ఆయన సందర్శించారు. జెసి మాట్లాడుతూ పౌష్టికాహార లోపం గల పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకు రావడానికి ఇది ఒక చక్కటి అవకాశం అని పేర్కొన్నారు. చిన్నారి తల్లి పద్మతో మాట్లాడారు. బంగారుకొండ కిట్ ద్వారా జరిగిన ప్రయోజనంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వారం 9.8 కేజీల బరువు ఉన్న నాగభూషణం 200 గ్రాములు బరువు పెరిగాడని తెలిపారు. ఆరు నెలల పాటు ఈ కిట్ అందిస్తామని తెలిపారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణతో పాటూ ఈ కిట్లను అందిస్తున్నామని తెలిపారు.

ఉచితం హుళక్కి

- ఇంటర్ పాఠ్యపుస్తకాలపై చేతులెత్తేసిన సర్కారు
- ఆందోళనలో విద్యార్థులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీపై ప్రభుత్వం చేతులెత్తేసింది. ఈ ఏడాది పాఠ్య పుస్తకాలు పంపించలేమంటూ ఇంటర్మీడియట్ బోర్డుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. ఇంటర్మీడియట్ విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజులపైగా గడిచింది. ఇప్పటికీ ప్రభుత్వం జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించలేదు. ఇంటర్ విద్యామండలి నిధులతో పాఠ్యపుస్తకాలను విద్యా సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేయాల్సి ఉంది. పుస్తకాల ముద్రణపై స్పష్టత కొరవడడంతో పుస్తకాలు అందే పరిస్థితి కన్పించట్లేదు. జిల్లాల విభజన తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో స్టాక్ ఉన్న కొన్ని పుస్తకాలను అరకొరగా విద్యార్థులకు పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. పుస్తకాలు లేకుండా తమ పిల్లలు ఎలా చదువుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నిస్తున్నారు. వేల

రూపాయలు వెచ్చించి బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారు.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 39900 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 42 వేల మంది ఉన్నారు. వీరిలో 30 శాతానికి పైగా ప్రభుత్వ, సంక్షేమ కళాశాలలో చదువుతున్నారు. ప్రభుత్వం సకాలంలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయకపోవడంతో గతేడాది సీనియర్ల వద్ద సేకరించిన పుస్తకాలను జూనియర్లకు అందజేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పాత పుస్తకాల ద్వారానే విద్యార్థులు పాఠ్యాంశాలను అభ్యసిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ఎపిఆర్‌జెసి, కెజిబివి, ఎపి మోడల్, సాంఘిక సంక్షేమ, ఎపి ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలల ఉన్నాయి. ఆయా కళాశాలలో అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాల్సి ఉంది. జిల్లాల విభజన తర్వాత ప్రతి మండలంలో ఓ బాలికల జూనియర్ కళాశాలను(హైస్కూల్ ప్లస్)ఏర్పాటు చేశారు. వీటిలో చేరిన విద్యార్థులక్కూడా ప్రభుత్వమే ఉచితంగా పుస్తకాలు అందించాలి. దీనికితోడు జిల్లాలో ఇంటర్‌బోర్డు గుర్తింపు ద్వారా నడుస్తున్న ప్రైవేట్ అన్ ఎయిడెడ్, ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకూ ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు ముద్రించి విక్రయించాల్సి ఉంది. ప్రభుత్వ పంపిణీ చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడింది. పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు కలిపి సుమారు రూ.2వేలకు ఖర్చు అవుతుంది.

ఇంటర్ విద్య పై ప్రభుత్వ నిర్లక్ష్యం

విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నామంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు నేతిబీర చందంగా మారాయి. విద్యా దీవెన అమ్మ ఒడి పథకాల పేరుతో నగదు అందజేస్తున్నామంటూ ప్రచారం చేస్తుంది. విద్యార్థుల అభ్యసనలో కీలకమైన పాఠ్యపుస్తకాలు అందజేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని అనుసరిస్తుంది. కరోనా వైరస్ కారణంగా అమలు చేసిన లాక్‌డౌన్ ఫలితంగా ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో జిల్లా వెనుకబడిన విషయం విధితమే. గత అనుభవాల నుంచి విద్యార్థులకు పాఠ్యపుస్తకాల అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపించాల్సి ఉన్న పూర్తి భిన్నంగా వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తోంది.

పాఠ్యపుస్తకాలు అందించే అవకాశం లేదు

ఈ ఏడాది ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలు అందించే అవకాశం లేదు. ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. అకాడమీ పుస్తకాలు బహిరంగ మార్కెట్లో అందుబాటు ధరల్లో ఉన్నాయి. వాటిని కొనుగోలు చేసుకోవాలని విద్యార్థులకు సూచించాము. ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంపునకు కషి చేస్తున్నాం.

- నరసింహం, ఆర్ఐఒ, తూర్పుగోదావరి జిల్లా

లక్ష్య సాధనకు కృషి చేయాలి : జెసి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

వ్యవసాయ అనుబంధ రంగాల్లో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ తరపున నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సూక్ష్మ స్థాయి ప్రణాళిక సిద్ధం చేయాలని జెసి ఎన్. తేజ్ భరత్ ఆదేశించారు. బుదవారం జెసి ఛాంబర్ లో వ్యవసాయ, పశు సంవర్ధక పని తీరుపై ఎంపిడిఒ, విఎఒ, విఎహెచ్ఎలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడారు. జిల్లాలో 54 డ్రోన్ కిసాన్ పైలట్ బృందాలను గుర్తించాల్సి ఉండగా, 40 బృందాలను గుర్తించామన్నారు. వారిలో 11 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి మండలం నుంచి 3 చొప్పున గుర్తించాల్సి ఉండగా బిక్కవోలు, రాజమండ్రి రూరల్ ఒకొక్కరినే గుర్తించడంపై ఆరా తీశారు. ఆసక్తి కలిగిన యువతను గుర్తించి వివరాలు పంపితే ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. వచ్చే బుధవారం నాటికి పెండింగ్ ఉన్న 14 బృందాలను నియమించి, ప్రతిపాదనలు పంపాలని తేజ్ భరత్ స్పష్టం చేశారు. జిల్లాలో పిఎం కిసాన్ కింద ఇకెవైసి 1,10,126 మందికి 96,279 పూర్తి చేశారన్నారు. 70,905 మంది కౌలు రైతులకు 56,198 మందికి కౌలుదారు కార్డులు జారీ చేశారన్నారు. జిల్లాలో గ్రౌండింగ్ అయిన 1,702 పశు యూనిట్ల లబ్ధిదారులకు పశు

టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి తేజ్‌భరత్

కిసాన్ క్రెడిట్ కార్డ్ జారీ చేసేందుకు బ్యాంకర్స్‌తో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. జగనన్న పాల వెల్లువ కింద అమూల్ ద్వారా పాల సేకరణ కోసం డిఆర్‌డిఎ, పశుసంవర్ధక శాఖ, అమూల్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో సమావేశం నిర్వహించి ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. ఇందుకు అవసరమైన విధి విధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు తో సర్క్యులర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎస్‌జిటి.సత్య గోవింద్, జిల్లా సహకార అధికారి వై.ఉమామహేశ్వరరావు, అమూల్ ప్రతినిధి ధీరజ్ పాల్గొన్నారు.

సమస్యలతో మగ్గుతున్న మిడ్డేమీల్స్ కార్మికులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సమస్యలతో మిడ్డే మీల్స్ కార్మికులు మగ్గిపోతున్నారు. వేతనాలు చాలక నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రోజుకు సుమారు 4, 5 గంటల పాటు విధులు నిర్వహిస్తున్నా నెలకు రూ.3వేలు మాత్రమే వేతనం ఇస్తున్నారన్నారు. కూలీలకు సైతం రోజువారి వేతనం రూ.500 నుంచి రూ.800 ఉంటుందని, పాఠశాలల్లో శానిటేషన్ పనిచేస్తున్న వారికి కూడా రూ.6వేల వరకూ చెల్లిస్తున్నారని తెలిపారు. రూ.3వేలతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఈ జీతాన్ని కూడా దఫదఫాలుగా ఇస్తున్నారని వాపోయారు.కూరగాయలు, నిత్యావసరాలు, వంట గ్యాస్ ధరల నేపథ్యంలో రూ.3వేలు ఏ మూలకూ రావట్లేదన్నారు. కొత్తగా రాగి జావను ప్రవేశపెట్టారన్నారు. వారానికి మూడుసార్లు కాయాల్సి రావడంతో గ్యాస్ బండ కూడా త్వరగా అయిపోతుందన్నారు. పొలం పనులకు వెళ్లలేక, ఇంటిలో ఖాళీగా ఉండలేక భర్తలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు వంట పని చేస్తున్నామని, అదికూడా తమకు నష్టం కలిగిస్తే ఎలా అంటూ బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వంట గ్యాస్‌ను ఉచితంగా అందించాలన్నారు. వేతనం

విద్యార్థులకు ఆహారం వడ్డిస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా, పనిని బట్టి చెల్లించాలన్నారు. మండలంలో మొత్తం 74 మంది పనిచేస్తున్నామని తెలిపారు. తమ సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని వేడుకుంటున్నారు. దీనిపై ఎంఇఒ సిహెచ్.సక్సేనా మాట్లాడుతూ మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటిని ఉన్నతాధికారులకు వివరించానని తెలిపారు.

ఉత్తీర్ణతా శాతం పెంచాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఎంఐఎస్ డిస్టిక్ కో-ఆర్డినేటర్ నరసింహారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం వేళ్లచింతలగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను, వర్క్ బుక్స్, జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించిందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రత్నమణి, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, సిఆర్‌పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

రీసర్వే పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రీ సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు సిసిఎల్ఆర్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం రీ సర్వే ప్రగతిపై జిల్లాలో నిర్దేశించుకున్న, సిసిఎల్ఎ నిర్దేశించిన లక్ష్యాలపై జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. జులై 6 నుంచి 11 వరకు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష చేశారు. గౌండ్ ట్రూథింగ్ సంబంధించి పోచవరం, హుకుంపేట, చీపురుగూడెం గ్రామాల్లో లక్ష్యాలను సాధించిన అధికారులను అభినందించారు. విఎస్ లాగిన్‌లో భాగంగా 10 గ్రామాలకు 4 పూర్తి చేశారని, మిగిలిన లక్ష్యాలను ఈ వారంలో పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు. 2,099 ఎకరాలకు 1,017 ఎక్స్‌టెంట్ వివరాలు నమోదు చేయగా ఇంకా 1,082 ఎకరాల వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. తహశీల్దార్ లాగిన్ కలవచర్లకు సంబంధించిన ఆన్‌లైన్ డేటా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జులై 12 నుంచి జూలై 19 వరకు నిర్దేశించిన లక్ష్యాలను ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూథింగ్ 54 గ్రామాల్లో పూర్తి చేయగా, ఈ వారం రాజానగరం మండలం కనవరంలో జిటి పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామ సర్వేయర్ లాగిన్ కోసం ఈ వారంకొవ్వూరు 3 గ్రామాలు, రంగంపేట 2, తాళ్లపూడి 2, నల్లజర్ల, రాజమహేంద్రవరం రూరల్ ఒక్కో గ్రామం లక్ష్యంగా ఇచ్చామన్నారు. ఈ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి - రాజానగరం

మండల అధికారుల తీరుపై ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి హాజరు కాకపోవడం, మొక్కుబడిగా కింది స్థాయి సిబ్బందిని పంపడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజానగరం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయం హాల్లో మండల అధ్యక్షురాలు మండారపు సీతారత్నం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. దీనికి విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శులు, ఎక్సైజ్ తదితర అధికారులు గైర్హాజరయ్యారు. కొన్ని శాఖల్లో మొక్కుబడిగా కిందిస్థాయి సిబ్బందిని అధికారులు పంపి చేతులు దులుపుకున్నారు. రాజానగరం పిహెచ్‌సిలో వైద్యాధికారి సుమారు నెల రోజుల నుంచి రోగులకు సేవలు అందించట్లేదని సర్పంచ్ కుందేటి ప్రసాద్ వైద్య సిబ్బందిని నిలదీశారు. కనీసం రోగులకు మంచి నీళ్లు కూడా ఇవ్వడం లేదన్నారు. సమాధానం చెప్పేందుకు మండల వైద్యాధికారి లేరు. దీనిపై ఎంపిడిఒ బి.రామారావు మాట్లాడుతూ గత మూడు మండల పరిషత్ సమావేశాల నుంచి మండల వైద్యాధికారి రావడం లేదన్నారు. ఆయనపై చాలా ఫిర్యాదు వచ్చాయని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. సమావేశానికి పూర్తి స్థాయిలో అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని మండల సర్పంచ్ సమాఖ్య అధ్యక్షుడు కోలపాటి వెంకన్న అడిగారు. దీనిపై ఎంపిడిఒ మాట్లాడుతూ సమావేశానికి రాని అధికారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. కలెక్టర్‌కు నివేదికలు పంపుతామన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొల్లి సత్యవతి, ఎం.వీర్రాజు, నానిబాబు, డిప్యూటీ తహశీల్దార్ సునీత పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని కరగపాడు పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ బొమ్మిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. మండలంలో గోపాలపురం- దొండపూడి, చిట్యాల-దుద్దుకూరు రోడ్ల టెండర్ల ప్రక్రియ జరుగుతుందన్నారు.

మహిళల సమస్యలను వింటున్న ఎంఎల్ఎ తలారి వెంట్రావు

అనంతరం రోడ్డు పనులు మొదలు పెడతారని తెలిపారు. రూ.22.5 కోట్లతో రోడ్లన్నీ పూర్తి చేస్తామన్నారు. మండలంలో 780 దరఖాస్తులు వచ్చాయని వారికి సర్టిఫికెట్లు, కౌలు రైతు కార్డు 112 అందించనున్నట్లు తెలిపారు. నాటుసారాపై పలువురు ఎంఎల్ఎ దృష్టి తీసుకెళ్లారు. దీని నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఫోన్‌లో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి, మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఒ నాయకులు బొమ్మిన నాగరాజు, కురుకూరి నాగేశ్వరరావు, వాసు బోయిన రాంబాబు, అయినపర్తి బంగారయ్య, పిన్నెల్లి సుందర్రావు, వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షులు ఎండపల్లి కవిత, సెక్రటరీ రాంబాబు, సర్పంచ్ ఎండపల్లి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'రోటరీ' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - నిడదవోలు

రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్ సేవలు అభినందనీయమని నిడదవోలు ఎంఎల్ఎ శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం రాత్రి పట్టణంలోని ఎబిఎన్ టౌన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులు గుంపుల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రోటరీ డిస్టిక్ గవర్నర్ ఆర్‌వి.సుబ్బారావు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ హాజరై మాట్లడారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సెయింట్ ఆంబ్రోస్ హై స్కూల్ విశ్రాంత హెచ్ఎం గోపాలస్వామి, రిటైర్డ్ రైల్వే గార్డ్ నూతలపాటి వెంకటేశ్వరరావు, యోగా గురువు పొడుగు నరేష్‌ను సత్కరించి, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్వయిజర్ శేఖర్, ఉపాధ్యక్షులు గుబ్బల సత్యప్రసాద్, కార్యదర్శి ఆకుల రాజేష్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ పోలనాటి స్వామి అయ్యప్ప, ట్రెజరర్ తుమ్మెద సత్తిరాజు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారంటీ' : జ్యోతుల

ప్రజాశక్తి- గోకవరం

టిడిపితోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ అని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం కొత్తపల్లిలో పార్టీ మండల అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో 'టిడిపి తోనే భవిష్యత్' కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతుల హాజరై మాట్లాడారు. మినీ మ్యానిఫెస్టోను వివరించారు. గతంలో శాసనసభ సభ్యునిగా ఉన్న సమయంలో గ్రామంలో సిసి రోడ్లు వేయించానని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వీటికి అనుసంధానంగా డ్రెయినేజీలు కూడా నిర్మించలేకపోయిందన్నారు. తాగునీటి కొరత కూడా తీర్చలేక పోయిందన్నారు. పలువురు మహిళలు పలు సమస్యలను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి అడపా భరత్‌బాబు, దిండి రాజు, ఎన్.రాంబాబు, ఆర్.సత్యనారాయణ, ఎ.సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టోపై టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణం ఎన్‌టిఆర్ కాలనీలో టిడిపి మినీ మేనిఫెస్టోపై ఆ ఆ పార్టీ నాయకులు కుందుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మినీ మేనిఫెస్టోతో ముద్రించిన కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. ఆయన వెంట టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు గూడపాటి వెంకట్రావు, నాయకులు వాకలపూడి వెంకటరత్నం, టిడిపి ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అంబటి వెంకటరమణ, తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఎస్‌కె.బాబు, జి.బుజ్జి, ఎం.రాధ, టి.ఆశీర్వాదం, బి.అనిల్, వై.రాజు, కె.రాము, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'హాస్టల్ విద్యార్థులకు అండగా నిలుస్తా'

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి ఎస్‌సి బాలుర హాస్టల్ విద్యార్థులకు అండగా ఉంటానని, సమస్యలు తీసుస్తానని తహశీల్దార్ కార్యాలయ గణాంక అధికారి మానవతా శాఖ మాజీ అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామంలోని బాలుర వసతిగృహానికి అవసరమైన రూ.5వేల విలువైన లైట్లు, ఫ్యాన్లు హాస్టల్ వార్డెన్ వినోద్‌కి జోడాల అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అవసరమైన మెటీరియల్ అందించడంతోపాటు వారికి టీచర్‌ను ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు, హాస్టల్ సహాయకులు సురేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు ధ్వంసం

ప్రజాశక్తి- కడియం

కడియం ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని బ్రాహ్మణ రేవుకు ఎదురుగా ఉన్న గాంధీ, పొట్టి శ్రీరాములు, మూడు సింహాల బొమ్మ విగ్రహాలకు అవమానం జరిగింది. ఈ విగ్రహాల్ని గుర్తుతెలియని వ్యక్తులు పాక్షికంగా ధ్వంసం చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్త ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని నిరసన తెలిపారు. మహాత్ముల విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించారు. దీనిపైన కడియం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా ఉండాలంటే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కంచర్ల చినభద్రరావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వాకచర్ల గుప్త, జిల్లా వాసవి సేవాదళ్ చైర్మన్ నాళం రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

బురద రోడ్డుతో ఇబ్బందులు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం దారవరం-మార్కొండపాడు హైస్కూల్‌కు వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. రైస్ మిల్లు వద్ద బురదగా ఉండడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోయారు. చిక్కాల బ్రాహ్మణగూడెం, ఎస్.ముప్పవరం, గారపాడు, కలవలపల్లి తదితర గ్రామాల నుంచి దారవరం, మార్కొండపాడు, చంద్రవరం, మల్లవరం గ్రామాలకు వెళ్లాలంటే ఇదే ప్రదాన రహదారి. రైస్ మిల్లులు వద్ద అర కిలోమీటర్ మేర రోడ్డు అధ్వానంగా తయారవ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పవన్‌కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని మండలంలోని పాలంగి గ్రామ వాలంటీర్లు డిమాండ్ చేశారు. పవన్‌కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వాలంటీర్ల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం గ్రామంలో నిరసన

పవన్ కళ్యాణ్ కటౌట్‌కి పాలాభిషేకం

ప్రజాశక్తి -దేవరపల్లి

వాలంటీర్లు మంగళవారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్నం కార్యక్రమానికి ప్రతిగా యర్నగూడెం బస్టాండ్ సెంటర్‌లక్ష పవన్‌కళ్యాణ్ కటౌట్‌కి జనసేన నాయకులు పాలాభిషేకం చేశారు. దిష్టిబొమ్మను దహనం చేసిన ప్రదేశంలో పసుపు, కుంకుమ, పాలతో శుద్ధి చేశారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం నాయకులు దొడ్డి గర్ల సువర్ణరాజు, అనిశెట్టి గంగరాజు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కవల సీత, వేణు మాధవి, పుట్ట కాశీ, అనిశెట్టి శ్రీనివాస్, కె.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించాలని వినతి

గోకవరం : గోకవరం పంజా వారి వీధిలో మెయిన్ డ్రెయిన్‌పై కల్వర్టు నిర్మించాలని స్థానికులు బుధవారం పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాస్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పంజా వారి వీధి ప్రజలు మాట్లడారు. డ్రెయినేజీపై ఉన్న పాత కల్వర్టును కూల్చేసి నెలరోజులైందన్నారు. నేటికీ అధికారులు గాని, ప్రజాప్రతినిధులుగానీ స్పందించట్లేదన్నారు. చిన్నారులు, వృద్ధులు డ్రెయిన్‌ను దాటేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కల్వర్టు నిర్మించి ప్రమాదాలు నుంచి కాపాడాలని కోరుతున్నారు. వినతిపత్రం అందించిన వారిలో తామర్ల రాంబాబు, వై.పెద్ద, జి.విష్ణు, కె.బాబ్జి, బి.మణి, కె.అవినాష్ ఉన్నారు.

కార్టూ'నిజం'



అలాగే డోర్ నెంబర్ మీది.. ఓట్లుమావి.. చెల్లింపులు మీవి.. దోపిడి మాది.. అంతే కద్సార్..!

జీవనశైలిలో మార్పుతో గుండెకు రక్షణ

ప్రజాశక్తి - రాజానగరం

నేటి ప్రపంచంలో వయస్సుతో సంబంధం లేకుండా ఆకస్మిక గుండెపోటులు సంభవిస్తున్నాయని, జీవనశైలి మార్పుతోనే గుండె సమస్యల నుంచి రక్షణ పొందగలమని క్లినికల్ న్యూరోఅనాటమీ ప్రొఫెసర్, మలేషియాకు చెందిన ఇంటర్నేషనల్ అఫైర్స్ లింకన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ కెబి.స్వామి అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్టమెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి కె.పద్మరాజు, ప్రొఫెసర్ డాక్టర్ స్వామి, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ పి.విజయనిర్మల హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో "లైఫ్ స్టయిల్ మోడిఫికేషన్ సేవిస్ ఫ్రమ్ సడన్ కార్డియాక్ డెత్స్‌పై అంతర్జాతీయ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. ప్రస్తుత కాలంలో ఎక్కువ మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారని, వయసుతో సంబంధం

అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు

లేకుండా గుండెపోటుతో మరణిస్తున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆకస్మికంగా సంబవించే గుండె సమస్యల పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ స్వామి కె.బి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గుండెపోటుతో మరణించే వారి సంఖ్య ఎక్కువైందన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, వాతారణ పరిస్థితులు, శారీర మానసిక ఆరోగ్య పరిస్థితులు వంటివి గుండె సమస్యలకు ఎలా కారణం అవుతున్నాయనే విషయాలని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. గుండె సంబంధిత వివిధ సమస్యలను ముందుగా గుర్తించడం, వాటికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. మధ్యపానం, ధూమపానం, ఒత్తిళ్లకు లోనుకావడం, అధిక వ్యాయామం వంటివి ప్రమాదాలకు కారణమన్నారు. ఆకస్మికంగా గుండెపోటు వస్తే చేయాల్సిన ప్రథమ చికిత్స, గోల్డెన్ అవర్ గురించి వివరించారు. గ్యాస్టిక్ సమస్యలు, గుండె సమస్యలు మధ్య వ్యత్యాసాన్ని తెలిపారు. రెగ్యులర్‌గా జనరల్ చెకప్‌లను చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జూవాలజీ విభాగాధిపతి కన్వీనర్ డాక్టర్ పి.విజయనిర్మల, అధ్యాపకులు డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ డి.కళ్యాణి, జ్యోతి, స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇసుక లారీల నిలిపివేతపై కేసు

ప్రజాశక్తి - సీతానగరం

మంగళవారం మునికూడలిలో ఇసుక లారీలు నిలిపివేతపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాటవరంలో బర్ల బాబూరావుకు చెందిన వే బ్రిడ్జి జెపి వెంచర్స్ నెలకు రూ.1.35 లక్షలకు ఒప్పందం చేసుకుంది. రూ.2 లక్షలు ఇవ్వాలని బర్ల డిమాండ్ చేశారు. వే బ్రిడ్జి వద్ద పనులు నిర్వహిస్తున్న జెపి సిబ్బందిని భయపెడుతూ వీడియోలు తీశారు. మంగళవారం మునికూడలిలో కొంతమంది రైతులతో కలిసి లారీలు అడ్డుకుని, జెపి సిబ్బందిని భయపెడుతూ కొంత సేపు లారీలు నిలిపివేశారని జెపి వెంచర్స్ ఇన్‌చార్జి వానపల్లి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బర్ల బాబూరావు, కొంత మంది రైతులపై సీతానగరం ఎస్ఐ చిరంజీవి కేసు నమోదు చేశారు.

దాడి కేసులో నిందితునికి రిమాండ్

ప్రజాశక్తి- కడియం

వివాహితపై దాడికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించారు. కడియం హైస్కూల్ గేటు సమీపంలో బేకరీలో పనిచేస్తున్న ఒక వివాహితపై పొట్టిలంకకు చెందిన కోరాటి దుర్గానగేష్ మంగళవారం కత్తితో దాడి చేసిన విషయం విధితమే. సమీప వ్యాపారులు, స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కడియం పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుని న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్ కు తరలించారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

సింగవరం ర్యాంపు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీతానగరం పోలీస్ పట్టుకున్నారు. పోలిన వీర్రాజు ట్రాక్టర్‌పై అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను సీతానగరం తహశీల్దార్‌కు అప్పగించారు. రూ.5వేల అపరాధ రుసుం వేశారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-కోటనందూరు

తుని పట్టణం 28వ వార్డు కొత్తపేటకు చెందిన వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు తుని పట్టణ సిఐ ఎం.నాగ దుర్గారావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుని పట్టణం కొత్తపేటకు చెందిన వివాహిత సోడరాజు దుర్గ భవాని సోమవారం ఇంటిలో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లిందని, అప్పటినుండి ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త సురేష్ కుమార్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అన్నవరం ఎస్ఐగా కిషోర్

ప్రజాశక్తి-అన్నవరం

బాధ్యతలు చేపట్టిన కిషోర్

అన్నవరం ఎస్ఐగా వాడపల్లి కిషోర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ కిషోర్ కాకినాడ దిశ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై అన్నవరం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా తనను కలిసిన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై తమ సిబ్బంది సహకారంతో ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి వాటి నివారణపై దృష్టి పెడతానని ఎస్ఐ తెలిపారు.

సానాను అభినందిస్తున్న అనుచరులు

ప్రజల మధ్యనే ఉంటా : సానా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజల మధ్యన ఉంటూ జీవితకాలం ప్రజా సేవకు పునరంకితం కావాలన్నదే తన ఉద్దేశమని సానా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సానా సతీష్ బాబు స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాలతో మరింత విస్తతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేయనున్నట్లు సతీష్ చెప్పారు. బుధవారం సతీష్‌ను పలువురు ప్రజా నాయకులు ప్రముఖుల ఆయన్ను కలిశారు. మంగళవారం స్థానిక రేచర్లపేటలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యోగాలు లేక ఇబ్బందిపడుతున్నామని యువత తనకు చెప్పడంతో అతి త్వరలోనే కాకినాడలో మెగా జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సతీష్ నాయకులకు హామీ ఇచ్చారు.

పూజలు చేస్తున్న హీరో గోపీచంద్

పాదగయలో సినీ హీరో గోపీచంద్ పూజలు

ప్రజాశక్తి-పిఠాపురం

పిఠాపురంలోని పాదగయ క్షేత్రాన్ని ప్రముఖ సినీ హీరో గోపీచంద్ బుధవారం సందర్శించారు. దేవాలయంలో ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు ఆలయ చరిత్ర, విశిష్టత గురించి వివరించారు. ఆలయంలోని కుక్కుటేశ్వర స్వామి, రాజరాజేశ్వరి, పురుహూతికా అమ్మవార్లు, దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆగంటి ప్రభాకర్, ఇఒ వడ్డి శ్రీనివాసులు ఆయనను సత్కరించారు.

యానాం వార్తలు

దీక్షలో పాల్గొన్న సిఐటియు నాయకుడు దుర్గాప్రసాద్

రెండో రోజుకు రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - యానాం

యానాం కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్‌లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకి చేరుకుంది. ఈ మేరకు బుధవారం సిఐటియు నాయకుడు గుదే దుర్గాప్రసాద్ వీరికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ 30 నెలల బకాయి జీతాలు విడుదల చేయాలని, సిబ్బందికి సంబంధించిన పది డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరం వద్దకు పలు పార్టీలు, వివిధ సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. అన్నాడిఎంకె అధ్యక్షుడు మంచాల సత్య సాయి కుమార్, లయన్స్ క్లబ్ యానాం పిల్లరాయ అధ్యక్షుడు పులవర్తి శ్రీను, జనమిత్ర అధినేత పొనుగుమట్ల విష్ణుమూర్తి, బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు, శేరు కృష్ణ, నిమ్మకాయల శ్రీను మాట్లాడారు. అనంతరం యానాం మున్సిపల్ ఉద్యోగుల సంఘ సభ్యులు మద్దతు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి కో-ఆపరేటివ్ సిబ్బంది మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో దీక్షను కొనసాగిస్తామని ఆ విధంగా నిర్ణయం తీసుకున్నట్లు సిబ్బంది తెలిపారు.

ఎపి సిఎం జగన్‌తో మల్లాడి భేటీ

ప్రజాశక్తి - యానాం

సిఎం జగన్‌ను సన్మానిస్తున్న మల్లాడి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు మల్లాడి కృష్ణారావు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం భేటీ అయ్యారు. జిల్లాతో పాటు యానాంకు సంబంధించిన అనేక పెండింగ్ అంశాలపై సిఎంతో మల్లాడి చర్చించారు.

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చెముడులంక శివారు గాంధీనగరంలో బుధవారం ప్రమాదాస్తు తాటాకింటికి నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమయ్యింది. మూడు కుటుంబాల వారు నిరాశ్రయులైనట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మత్సా రమణమ్మకు చెందిన ఇంటిలో పేరపు పార్వతమ్మ, మీసాల ఈశ్వరమ్మలకు చెందిన రెండు కుటుంబాల ఆ ఇంట్లో అద్దెకు నివాసం ఉంటున్నారు. వీరంతా రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలు. ఆయా పోర్షన్లకు తాళాలు వేసి పొలం పనులకు కూలికి వెళ్లారు. బుధవారం సుమారు 4 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా ఏర్పడిన మంటల వల్ల తాటాకు ఇల్లు పూర్తిగా క్షణాల్లో కాలి బూడిదైనట్లు వారు తెలిపారు. స్థానికులు మండపేట అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఆఫీసర్ జె.హనుమంతరావు ఆధ్వర్యంలో హుటాహుటిన సిబ్బంది వచ్చి మంటలు పక్క గహాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. అడబాల త్రినాథరావుకు చెందిన పక్క నివాసంలోని రెండు విద్యుత్ మీటర్లు, రెండు గుమ్మాల తలుపులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంట్లో ఉన్న కొంత నగదుతో పాటు వస్తువులు, దుస్తులు, ఫర్నిచర్, వంటపాత్రలు పూర్తిగా కాలి బూడిదవడంతో ఆయా కుటుంబాల వారు కట్టుబట్టలతో మిగిలారు. మొత్తం ఆస్తి నష్టం సుమారుగా రూ.9 లక్షలు వరకు ఉంటుందని బాధిత కుటుంబాలు వారు తెలిపారు.


జాబితాను బ్యాంకర్స్‌కు అందిస్తున్న జెడి

సిసిఆర్‌సి కార్డుల జారీపై అవగాహన

ప్రజాశక్తి -కరప

మండలంలో కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు, రుణ సదుపాయంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు. కౌలుదార్ కార్డు, సిసిఆర్సి కార్డును ఆధారంగా చేసుకుని రుణ సదుపాయాన్ని కల్పించే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విజయ్ కుమార్ పలు సూచనలు చేశారు. మండలంలో 3067 కౌలు కార్డులు మంజూరు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 2 వేల కౌలు కార్డులు ఇచ్చినట్టు తెలిపారు. సూక్ష్మస్థాయిలో మిగిలిన కౌలు దారులందరినీ గుర్తించి త్వరితగతిన వారికి కార్డులు జారీ చేయించి రుణ సదుపాయం కల్పించే విధంగా కృషి చేయాలని రైతు భరోసా సిబ్బందిని జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు కె.బాబూరావు, కరప మండల వ్యవసాయ అధికారి ఎవి.రాజేష్ పాల్గొన్నారు.

నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పిఆర్ భవనాల నిర్మాణం పనులు వేగవంతం చెయ్యాలని డిఎల్‌డిఒ పాటంశెట్టి నారాయణమూర్తి ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయితీ రాజ్ భవనాల నిర్మాణ పురోగతిపై గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత, బివి.ఎస్.మూర్తి, భాస్కర రమేష్, బి.విజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు. త్వరితగతిన భవనాలను పూర్తి చేసి మాత్య విభాగాలకు అందజేయాలని సూచించారు.

మాజీ కౌన్సిలర్ రామారావు మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బొమ్మలగుడి వీధికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల రామారావు (83) బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. ఆయన ముప్పున రామారావు చైర్మన్‌గా ఉండగా మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించారు. పెద్దాపురం టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా అనేక సంవత్సరాల పాటు సేవలందించారు. ఆయన భార్య కూడా మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించగా ప్రస్తుతం ఆయన కుమారుడు ఆకుల కృష్ణ బాపూజీ మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందిస్తున్నారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిఐటియు జిల్లా నాయకులు దారపరెడ్డి క్రాంతి కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ, డివైఎఫ్ఐ నాయకులు యాసలపు రమేష్ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

అపరిచిత వ్యక్తుల సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

సముద్రంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు, లేదా మెరైన్ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని కొత్తపల్లి ఎస్ఐ రామలింగేశ్వరరావు మత్యకారులను కోరారు. బుధవారం ఆయన పోలీస్, మెరైన్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో సముద్ర తీరంలో నిర్వహిస్తున్న ఆపరేషన్ కవచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు తీరంలోకి ప్రవేశించి అల్లర్లు సృష్టించే అవకాశం ఉందన్న నిఘా వర్గాల సమాచారం మేరకు తీర ప్రాంతంలో నిఘాను ముమ్మరం చేసినట్లు తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులకు అపరిచిత వ్యక్తులు లేదా ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

మెడికవర్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడకు మెడికవర్ హాస్పిటల్స్‌లో అరుదైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ చేసినట్టు డాక్టర్ మురళీధర్ తెలిపారు. సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ రోగి సరైన సమయంలో రావడంతో సరైన చికిత్స అందించడం వల్ల పేషెంట్ ప్రాణాలని కాపాడగలిగామని చెప్పారు.

నూతన కంప్యూటర్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కర్, విడదాసరి రాజా, కొట్టు పవన్ కుమార్, కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యుడు వాసన్ శెట్టి గంగ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని పి.నాయకంపల్లిలో ఎస్ఐ వై.గణేష్ కుమార్ బుధవారం వారధి కార్యక్రమంలో మాట్లాడారు. సైబర్ మోసాల పట్ల లోన్ యాప్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు చెప్పే మాయమాటలు నమ్మకూడదని, ఎవరైనా బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని అప్డేట్ కోసం ఒటిపి అడిగితే వారి మాటలు నమ్మి ఒటిపి చెప్పకూడదన్నారు, అదే విధంగా రాబోయే ఎలక్షన్ దృష్ట్యా ప్రజలు ఏ విధమైన గొడవలు పడకూడదని దొంగతనాలు జరగకుండా ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.నాయకంపల్లి నాయకులు మలిరెడ్డి పాపరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గుర్తించిన కౌలు రెతులకు బ్యాంకు, ఇతర రుణాలు సత్వరమే మంజూరు చెయ్యాలని మండల వ్యవసాధికారి ఇమ్మిడిశెట్టి సత్య విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో పలు బ్యాంకుల మేనేజర్లు, రెవెన్యూ సిబ్బంది, వెటర్నరీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సత్య కౌలు రైతులకు రుణాలు ఇప్పించాలని అందుకు అవసరమైన జాబితాలను అందించారు. రుణాల జారీలో బ్యాంకర్లు చెప్పిన సమస్యలను పరిష్కరిస్తామని ఎఒ సత్య చెప్పారు. కిసాన్ క్రెడిట్ రుణాలు, సున్నా వడ్డీ రుణాల వివరాలు త్వరితంగా ఆప్‌లోడ్ చేయాలని ఆయా బ్యాంకుల మేనేజర్లకు సిబ్బందికి వివరించారు. ఈ సమావేశంలో విఎఎలు, వెటర్నరీ సిబ్బంది, పలు బ్యాంకుల మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినది

గంటా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : కృష్ణమూర్తి, డోరు నెం.10-75, కాటకోటేశ్వరం గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాకు చెందిన **ఒరిజినల్ జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజునెం.1005/2014 మరియు ప్రామిసరీ నోట్ మరియు కెనరా బ్యాంక్ అకౌంట్ 1409101103182 కు చెందిన చెక్ నెం.521903 మరియు ఇతర ముఖ్యమైన పేపర్లు గల కవరు** ఇ.సి తీయించు నిమిత్తం **ది.13-06-2023**వ తేదీన నేను స్కూటర్ పై వెళ్ళు చుండగా పడిపోయినది. ఎంతవెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపి చిరునామాకు అందచేయగలరు.

లింకు డాక్యుమెంట్ పోయినది

పెద్దాపురం మండలం, దివిలి గ్రామానికి చెందిన బండారు తమ్మరావుకు సంబంధించిన సర్వే నెంబరు 18లో 267 చ॥గ॥ ఇంటి స్థలమునకు లింకు **డాక్యుమెంటు నెంబరు 1549/2004** జిరాక్స్ నిమిత్తం దివిలి గ్రామం నుంచి పెద్దాపురం వెళ్ళుచుండగా తేది. 05-07-2023వ తేదీన పడిపోయినది. ఎవరికైనా దొరికినట్లయితే మాకు అందజేయవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు:
బండారు తమ్మరావు
దివిలి గ్రామం, పెద్దాపురం మండలం
సెల్: 7981480057

అమలాపురం పురపాలక సంఘము
ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానము

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో రూ. 1.00 లక్ష పై బడిన అభివృద్ధి మరియు సాధారణ పనులకు థర్డు పార్టీ క్వాలిటీ కంట్రోల్ కొరకు కన్సల్‌టెన్సీ వారి ఆసక్తి వ్యక్తీకరణ (Expression of Interest) క్రింద విధముగా ఆహ్వానించడమైనది.

1. షెడ్యూల్ పొందుటకు నాన్ రిఫండబుల్ డిపాజిట్
   ఎ) థర్డు పార్టీ క్వాలిటీ కంట్రోల్ : రూ. 5,000/- + రూ. 500/- షెడ్యూల్ కాస్ట్
2. షెడ్యూల్ రుసుము చెల్లించుటకు ఆఖరు తేది : ది.12-07-2023 నుండి ది. 18-07-2023
3. టెండరు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది : ది. 19-07-2023
4. షెడ్యూల్ సమర్పించుటకు ఆఖరు తేది : ది. 20-07-2023 సా॥ 4.00 గం॥ల వరకు
5. టెండరు తెరచు తేది : ది. 20-07-2023 సా॥ 4.30 గం॥లకు

(నోటు: థర్డు పార్టీ క్వాలిటీ కంట్రోల్ కొరకు 5 సం॥ముల అనుభవం కలిగిన వారికి మాత్రమే అర్హులు)
పూర్తి వివరములు ఆఫీసు పని వేళల యందు ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- **కమిషనరు,** అమలాపురం పురపాలక సంఘం

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 163/2020

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Amalapuram Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Sundara Srinivasa Rao & Others ...Opponents

Notice to Opponent :- 2
OPP2. Medicharla Naga Raju, S/o. Nageswara Rao, Hindu, aged 30 Years, Business, Coconut Business, Malkipuram, R/o. D.No.2-26/3, Ramaraju Lanka, Malkipuram, E.G.Dist. (Opponent-2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 18-07-2023 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will bedecided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., Advocate KAKINADA

In the Court of the Prl. District Judge at Eluru
M.V.O.P. No. 500/2022

Between:
Nelli Vamsi ...*Petitioner*
AND
T.Gopi Krishna & Others ...*Respondents*

R-1: T.Gopi Krishna, S/o. Haranadha Rao, Driver of Lorry bearing No. AP 16 TJ 5105, R/o. H.No. 13-3-9/A, Kotilingala Peta, Rajahmundry Urban, East Godavari Dist - 533101.

మీరు పై తెలిపిన M.V.O.P. 500/22 లో పై తెలిపిన 1వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన Principal Dist. Judge, Eluru వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **జులై, 24వ తేదీన 2023వ సం॥రం ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 24-07-2023

B.SANTHARAM
T.MADHU, Advocates
Eluru, Cell: 9494417090

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తణుకు
O.S. No. 669 of 2020

Between:
శ్రీ కర్రి విజయకుమార్ రెడ్డి ...*Plaintiff*
AND
శ్రీ కనిపే వెంకటరమణ ...*Defendant*

To:
Defendant: శ్రీ కనిపే వెంకట రమణ, S/o. వెంకటరావు, Male, వయస్సు 52 సం॥లు, చున్నాల రాజు మున్సిపాలిటీ కార్పొరేషన్, హైస్కూల్ కాంప్లెక్స్, ఎలిమెంటరీ సెక్షన్, Opp. ఆనంద్ రెసిడెన్సీ, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పిటీషనర్/ వాది దాఖలు చేసిన ప్రకటన

పై నెంబర్ గ్రంథంలో వాది శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ వేయగా, మీరు కావాలని నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీరు **ది. 26-07-2023వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

ఐనంపూడి కామేశ్వరరావు
తణుకు **ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
ది.11-07-2023 అడ్వకేట్స్, తణుకు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 210/2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Kakinada Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Chanduri Radha Krishna & Others ...Opponents

Notice to Opponent :- 3
OPP3. Chandaka Srinu, S/o Suryanarayana, Hindu, aged 30 years, Employee, PoliceConstable AR-3372, Kakinada, R/o D.No. 17-127, Police Quarters, Bhanugudi, Kakinda,E.G.Dist. (Opponent-3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 18-07-2023 for your appearance. So you are here by requested to appear before the office ofHonourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will bedecided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., Advocate KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 392/2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Kakinada-2 Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Madakam Akkamma & Others ...Opponents

Notice to Opponents 5 & 7
OPP5. Chatla Asirwadam, S/o. Apparao, Hindu, aged 51 Years, Employee, Secondary Grade Teacher, Municipal Corporation Ele. School, Randhivari Veedhi, Rajamahendravaram, R/o.D.No.16-34-19, Sambamurthy Nagar, 2nd Street, Kakinada, E.G.Dist. (Opponent-5)
OPP7. Bonasi Venkata Ramana, S/o. Venkatayya, Hindu, aged 41 years, Employee, Principal Ratna Solomon College of Elementary Education, Krishnunipalem, Gokavaram, R/o. D.No.1-43, Seethapalli, I Polavaram, Rampachodavaram Mandal, E.G.Dist. (Opponent-7)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to18-07-2023 for your appearance. So all of you are here by requested to appear before theoffice of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter willbe decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., Advocate KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 27/2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Rep. By it's Foreman, P.Vijaya Sree, W/o. D.V.S. Anil Kumar, Rajahmundry, E.G.Dist. ...Disputant
And
Ommi Satyanarayana Murthy & Others ...Opponents

Notice to Opponents 1,2
OPP1. Ommi Satyanarayana Murthy, S/o. Tammayya, Hindu, aged 47 years, Employee, P.R.O. Kamalakar Hospital, Near Prakash Nagar, Round Park, Rajahmundry, R/o. D.No.52-16-4, Rajendra Nagar,Rajahmundry,E.G.Dist. ...(Opponent-1)
OPP2. Madiki Jai Vinod Khanna, S/o Sudharsana Rao, Hindu, aged 43 years. Employee, Senior Assistant, O/o. Regional Joint Director of Collegiate Education Department. Rajahmundry. R/o D.No.48-3-24, Subbarao Peta, Rajahmundry, E.G.Dist. ...(Opponent-2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to18-07-2023 for your appearance. So all of you are here by requested to appear before theoffice of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter willbe decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., AdvocateKAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 162/2020

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Kakinada Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Polinati Naresh & Others ...Opponents

Notice to Opponents 1,3,4
OPP1. Polinati Naresh, S/o. Suryanarayana, Hindu, aged 39 Years,Employee, Police Constable, P.C No.2242, 3rd Battalion, APSP, Kakinada, R/o. D.No.2-34/5, Rayudupalem, Ramanayyapeta, Kakinada, E.G.Dist. (Opponent-1)
OPP3. Vasarla Vijaya Narasimha Prasad, S/o. Bhanu Satyanarayana Murthy, Hindu, aged 33 Years, Employee, Police Constable, P.C No.2483, 3rd Battalion, APSP, Kakinada, R/o. Q.No.B-21/241, 3rdAPSP Quarters, Ramanayyapeta, Kakinada, E.G.Dist. (Opponent-3)
OPP4. Karri Venkata Rao, S/o. Ramarao, Hindu. Aged 47 Years, Employee, Head Constable, No.1703, 3rd APSP, Kakinada,R/o.D.No. C/465, 3rd APSP Quarters, Ramanayyapeta, Kakinada, E.G.Dist. (Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to18-07-2023 for your appearance. So all of you are here by requested to appear before theoffice of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter willbe decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., Advocate KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 39/2020

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Rajahamundry Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Nadikoti Madhav & Others ...Opponents

Notice to Opponents 1,3,4
OPP1. Nadikoti Madhav, S/o N. Sri Rama Krishna Rao, Hindu, aged36 years, Employee, Junior Operator, International Paper APPMLimited, Rajamahendravaram, R/o. D.No. 23-17-26/2, LalithaNagar, 3rd Street, Rajahmundry, E.G.Dist. ...(Opponent-1)
OPP3. Pallala Madhava Reddy, S/o. Viswa Reddy, Hindu, aged 43 years, Employee, Police Consrable, G.No.483, Bommuru Police Station, R/o.D.No.1-11, Yerragonda Village, Y.Ramavaram Mandal, E.G.Dist. ...(Opponent-3)
OPP4. Nadigatla Appala Narasayya, S/o. Subbarao, Hindu, aged 37 years, Employee, Police Consrable, G.No.2237, 1-Town Police Station, Rajahmundry, R/o. D.No.12- 12-6, Aryapuram, Mulagayya,Rajahmundry, E.G.Dist. ...(Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to18-07-2023 for your appearance. So all of you are here by requested to appear before theoffice of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., Advocate KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 389/2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Kakinada-2 Branch, Rep. By it's Foreman, ...Disputant
And
Katta Appa Rao & Others ...Opponents

Notice to Opponents 1,2,3,5,6,7
OPP1. Katta Appa Rao, S/o. Venkata-Rao, Hindu, aged. 49 years, Employee, Police Head Constable, P.C.No.3069, Spl.Party (ANS), Kakinada, R/o. D.No.D-5/33,Reserve Police Line, Bhanugudi Junction, Kakinada, E.G.Dist. (Opponent-1)
OPP2. Palacharla Rama Rao, S/o Satyanarayana, Hindu, aged 45 years, Employee, Police Constable, P.C.No. 3131, Spl.Party (ANS), Kakinada, R/o. D.No.9-226, Swathi Apartment, Ramanayyapeta, Sarpavaram, E.G.Dist. (Opponent-2)
OPP3. Golakoti Venkateswara Rao, S/o Satyanarayana, Hindu, aged 54 years, Employee, Police Head Constable, P.C.No.3116, Spl.Party (ANS), Kakinada, R/o D.No.10-436, Eswar Nagar, Ramanayyapeta, Kakinada, E.G.Dist. (Opponent-3)
OPP5. Veedhi Ravi Babu, S/o. Surya Sekhar Babu, Hindu, aged 35 Years, Employee, Police Constable, P.C.No.3687, Spl.Party (ANS), Kakinada R/o.D.No. 1-8-30, Raja Ratna Street. New Colony,Mandapeta, E.G.Dist. (Opponent-5)
OPP6. Sivangi Bhanu Murthy Raju, S/o. Venkata Raju, Hindu, aged 45 Years, Employee, Police Constable, P.C.No.3240, AR, Kakinada, R/o.D.No. Bhanugudi Junction, Kakinada, E.G.Dist. D-12/95, Reserve Police Line, (Opponent-6)
OPP7. Gudala Sekhar, S/o. Appa-Rao, Hindu, aged 33 years, Employee, Police Constable, P.C.No.851, Spl.Party (ANS), Kakinada,R/o. C/485, 3rd APSP, Ramanayyapeta, Kakinada, E.G.Dist. (Opponent-7)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amountand the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to18-07-2023 for your appearance. So all of you are here by requested to appear before theoffice of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on18-07-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 18-07-2023
MD. M.CHISTI., AdvocateKAKINADA